

# చల్లని నీడ

వాచస్పతి

**ఎయిరిండియా** విమానం రన్‌వేలో కాసేపు పరిగెట్టి, పక్షిలా మెల్లగా పైకిలేచి కాసేపట్లో వేగాన్ని పుంజుకుంది. చిన్నదై దూరమై పోతున్న షికాగో నగరాన్ని విండో నుండి చూస్తూ గాఢంగా నిట్టూర్చింది శాంతి. విమానం నీలిమేఘాలను దాటుకుని, ఇంకా పైకి రావడంతో మరేమీ చూడలేక, చూపులు తిప్పుకుంది.

ఆమె హృదయంలో విరుద్ధభావ పోరాటం తీవ్రంగా సాగుతున్నది. ఆ తీవ్ర సంఘర్షణకు సుకుమారమైన ఆమె హృదయం తట్టుకోలేక పోతున్నది. మనసులోని ఆ అలజడి ఎంత దాచినా దాగక ముఖంలో ప్రతిఫలిస్తున్నది. ఎయిర్ ప్లేన్‌లో చల్లగా ఉన్నా, శాంతి నుదుటి మీద స్వేదబిందువులు ఏర్పడ్డాయి. చేతిలోని రుమాలుతో నుదుట పట్టిన చెమటను సున్నితంగా అద్దుకుంటూ, తనవేపే వస్తున్న ఎయిర్ హోస్టెస్ వేపు చూపులు తిప్పింది. చిరునవ్వుతో శాంతిని సమీపించింది ఏర్‌హోస్టెస్.

"గిడ్డీగా ఫీలవుతున్నారా... వేడివేడి కాఫీ తీసుకుంటారా?" అంది చిరునవ్వుతో. శాంతి ముఖం చూశాక ప్లేన్ ప్రయాణం చేసే టప్పుడు కలిగే సిక్‌నెస్‌లా భావించిం దామె.

అంగీకార సూచనగా తల వూపింది శాంతి.

కాఫీ తీసుకుంటూ—"థాంక్యూ!" అంది.

వేడివేడి కాఫీ తాగాక, శరీరానికే కాక మనసుకు కూడా కాస్త స్వస్థత చేకూరినట్లనిపించింది.

చుట్టూ కలయ జూసింది. తెలిసిన వాళ్ళెవరూ లేరు. వివిధ రాష్ట్రాలకు చెందిన ఇండియన్సూ, ముగ్గురు అమెరికన్సు, మరో ముగ్గురు యూరోపియన్సూ ఉన్నారు. విమానంలో ఒంటరిగా ప్రయాణం చేయడం ఇది మొదటిసారి తనకు!

బొంబే నుండి హైదరాబాద్‌కు వెంటనే కనెక్షన్ ఇస్తారా, లేదా బొంబేలో కొంతసేపు ఉండవలసి వస్తుందో సరిగ్గా తెలీదు.

తను వస్తున్నట్లు సుజా వాళ్ళకు టెలెక్స్ పంపింది. బేగంపేట ఏర్‌పోర్టుకు తప్పక వస్తారు.

కానీ, బొంబే వస్తారన్న నమ్మకం తనకు లేదు.

సుజా వాళ్ళనంతా చూడబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది.

కానీ...కానీ ఆయన మాటలు, వైఖరీ తీరని ఆవేదనను కలిగిస్తున్నాయి.

ఏదో ఆందోళన, అశాంతి.

ఏం చేయాలో తోచని అయోమయస్థితి...

ఆయన చెప్పినట్లు చేయడమా, లేక...

సుజా వ్రాసిన జాబు చదివాక... అసలు సుజా అలాంటి జాబు రాస్తుందని అనుకోలేదు. కల్యాణి అలా రాయించిందేమోనని తన అనుమానం!

ఆ ఆలోచన రాగానే, పర్సు తీసి అందులో నుండి ఉత్తరం తీసింది. అప్పటికే ఏ పదిసార్లో చదివిందా ఉత్తరాన్ని శాంతి. అయినా మళ్ళీ చదవ సాగింది.

"డియర్ మమ్మీ!

ఇంత పెద్ద ఉత్తరం ఎవరు రాశారని ఆశ్చర్య

పోతున్నావా? నేనే..సుజాను. డాడీ, మమ్మీ కులాసాగా ఉన్నారనుకుంటాను.

కొన్ని నెలల క్రితం బేబీ సుజన కుమారి సుజనగా మారింది. ఆ సమయంలో నానమ్మ విమ్మ పిలిపించాలని చాలా తీవ్ర ప్రయత్నం చేసింది. కల్యాణి ఆంటీ, నేనూ ఆ ప్రయత్నాలు పడనివ్వలేదు. ఇంట్లో ఉన్న ఆ వారం రోజులూ నానమ్మ చాదస్తంతో నా ప్రాణం తీసేసింది! ఆమె మాట వినని నప్పుడల్లా విసుక్కోటం, సణగడం ప్రారంభిస్తుంది. ఈ విసుగూ, కోపం రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. తిట్ల అక్షింతలు చల్లడం ప్రారంభిస్తే అవి అందరి మీదా పడవలసిందే! ఎవరినీ వదలి పెట్టదు. 'కని నా మీద వేసిపోయారో!' అని ఇరుగుపొరుగు వారితో, ఇంటికి వచ్చిన బంధువులతో చెప్పి ఏడుస్తుంది. 'పది సంవత్సరాల నుండి ఈ బాధ్యత నెత్తిన వేసుకున్నాను. ముసలిదాన్నయాను. ఈ పిల్లల్ని పెంచడం ఇక నా వల్ల కాదు. నా మాట వాళ్ళు వినరు. వాళ్ళ పనులు నాకు నచ్చవు. కన్న వాళ్ళు చుట్టం చూపుగా వచ్చి చూసిపోతారు. కన్నారో, కక్కారో మరి నాకు తెలీదు. ఆ తండ్రికి బుద్ధి లేకుంటే, ఆ తల్లికి జ్ఞానం లేదా? ఆడ జన్మ ఎత్తలేదా?' ఇలా సాగుతుంది నానమ్మ ధోరణి. ఒక్కోసారి నన్నూ, సుమను దగ్గరకు తీసుకుని, కన్నీరు కారుస్తుంది. అప్పుడు నాకు ఏడుపొస్తుంది. మమ్మీ! నా నమ్మంటే నాకెంతో ఇష్టం! ఆమె ఆరోగ్యం క్షీణించి పోతుంది. మా బాధ్యతని మోయలేదేమో అనిపిస్తుంది.

అమ్మా! ఒక్కమాట అడుగుతాను. మ ప్రేమను కోపు కదూ! కన్నపిల్లలకు దగ్గరగా ఉండాలని తల్లికి అనిపించదా? పిల్లలకన్నా డబ్బే ఎక్కువా? తల్లి ఉండీ, మేము తల్లి ప్రేమకు నోచుకోలేని నిర్భాగ్యులమయ్యాము. సుమ ఒక్కోసారి మొండిగా ప్రవర్తిస్తుంది. అలాంటప్పుడు ఏం చేయాలో నానమ్మకు, నాకు అర్థం కాదు. 'నిన్ను మీ అమ్మ దగ్గరకు పంపించేస్తాను' అని నానమ్మ బెదిరిస్తే— 'నాకు అమ్మలేదుపో' అని కోపంగా, మొండిగా అంటుంది!''


ఆ వాక్యం చదవగనే శాంతి కన్నుల్లో గిర్రున నీరు తిరిగింది. గుండెలో గుచ్చుకున్న ముల్లును కదిలించినట్లు కలుక్కుమంది. విలవిలలాడిపోయింది. మెల్లగా నిట్టూర్చి కొద్ది నిముషాలు అలాగే ఉండిపోయింది. తరివాత, చేతిగుడ్డతో కన్నీరద్దుకుని, తిరిగి జాబు చదవసాగింది.

''అమ్మా! ఎంత డబ్బు సంపాదించాక మీ పిల్లల దగ్గరకు వస్తారు? ఇప్పటికి పది లక్షల పైన సంపాదించినట్లు నానమ్మ చెప్పింది. ఇంకెంత సంపాదించడం మీ జీవిత ధ్యేయం? అక్కడే ఉండిపోవడం మీ ఉద్దేశమైతే, మమ్మలను కూడా తీసి కెళ్ళకూడదూ? డబ్బు సంపాదించుకునేందుకు, మీరు సుఖంగా, హాయిగా ఉండేందుకు ఎంతో బాగున్నదేశం పిల్లలను దగ్గర ఉంచుకునేందుకు బాగుండదా? కన్నపిల్లల మీదా, మాతృదేశం మీదా కొంచెమైనా అభిమానం లేదా!

ఈ విషయాలన్నీ మీతో చెప్పుకుని, లేదా రాసి మీ మనసుకు కష్టం కలిగించటం ఇష్టం లేకే ఎప్పుడూ మా బాధ మీతో చెప్పలేదు. ఇప్పుడిక తత్యంతరం లేక రాస్తున్నాను. ప్రతి దానికీ సబ్‌స్టిట్యూట్ ఉంది కానీ, తల్లికి మటుకు లేదట! అలా అని కల్యాణి పిన్ని చెప్పింది.

నానమ్మ ఈ మధ్య తిరలేకుండా ఉంది. కల్యాణి పిన్నే అన్ని చూసుకుంటుంది. స్కూలుకెళ్ళి తన పిల్లల్ని చూసుకుని, మమ్మలనూ చూడాలంటే పిన్నికి చాలా కష్టం. మువ్వు వచ్చి మా బాధ్యతను మరెవరికైనా అప్పచెప్పు. లేకుంటే, డబ్బున్న వాళ్ళకోసం కావలసినన్ని రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయి కదా! వాటిల్లో ఒకదాన్లో చేర్పిస్తే సరిపోతుంది! వ్రాయాలనుకున్న విషయాలన్నీ వ్రాశాననుకుంటాను.

విత్ లవ్,
సుజా.''




కాగితాలు మడిచి పర్సులో పెడుతూ, గాఢంగా నిట్టూర్చింది శాంతి. అంతవరకూ కనుకొనకుల్లో నిలచిన కన్నీటిబొట్లు చెంపలమీదుగా జారాయి. ఆ కన్నీటిని తుడుచుకోవాలన్న ప్రయత్నంకూడా వెంటనే చేయలేదు. ఆమె మనసు ఆశ్చర్యపోతుంది. ఆ దీ చెండుతుంది. ఎంత ఎదిగి పోయింది సుజా!

అవును. పదమూడు సంవత్సరాలు నిండిన పిల్ల! నైన్త్ క్లాస్ చదువుతున్నది.

లోకాన్ని అర్థం చేసుకునే ప్రయత్నంలో ఉన్నది. కానీ . . .కానీ . . . ఈ ఉత్తరం సుజా వ్రాసిందంటే నమ్మలేకుండా ఉంది తను... కల్యాణి రాయించింది... ఊహూ... అలా ఎందుకనుకోవాలి?

సుజా బేబీ కాదు. ఇన్ని సంత్సరాలుగా తెలుసుకోలేకపోయింది. తను... ఎంత పొరపాటు చేసింది. ఆ భావన రాగానే మనసులో విపరీతమైన బాధ శిలలా లేచింది.

దోసిట్లో ముఖం దాచుకుని నిశ్శబ్దంగా రోదించసాగింది. రెండు నిముషాల తరవాత, తనను తను సంభాళించుకో కలిగింది. గతమనే బాటలోకి ఒక్కొక్క అడుగే మెల్లగా వేసింది ఆమె మనసు.

అప్పుడు సుజనకు మూడేళ్ళు, సుమనకు సంవత్సరం ఉంటుంది వయసు. ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించి యు. ఎస్. లో ఉద్యోగం వచ్చింది. గవర్నమెంట్ హాస్పిటల్లో చేస్తున్న డాక్టర్ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, అమెరికా ప్రయాణం కట్టారు!

''ఉద్యోగం చేస్తూనే ఎమ్. ఎస్. చేస్తాను'' అన్నాడు ఎంతో ఉత్సాహంగా, సంతోషంగా.

తన ఆనందానికి అవధులే లేవు!

పరిచయస్తులూ, స్నేహితులూ, బంధువులూ తన (వ) అదృష్టాన్ని వేనోళ్ళ పొగిడారు! భూతల స్వర్గానికి వెళ్తున్నట్టు అంతా మాట్లాడారు.

తనూ అలాగే అనుకుని మురిసిపోయి, భ్రమలో పడిపోయింది.

రెండేళ్ళు కాలం రెక్కలొచ్చి ఎగిరిపోయినట్లు అతివేగంగా జరిగిపోయింది.

ఈ రెండేళ్ళలో ఫ్రీజ, టి. వి., టేప్ రికార్డర్సు, కారూ, వగైరా వగైరాలు ఇంటిని అలంకరించి తన మనసును అలరించాయి.

ఇండియాలోనే ఉన్నట్లయితే ఎన్నేళ్ళు సంపాదిస్తే ఇవన్నీ కొనగలరు? ఇలాంటి అవకాశం రావడం నిజంగా తన అదృష్టమేనని మురిసిపోయిన క్షణాలెన్నో!

పిల్లలను చూసుకుంటూ. టి. వి. తో కాలక్షేపం చేస్తూ, కార్లో షికార్లు కొడుతూ ఆ రెండేళ్ళు రెండు నెలల్లా గడిపింది!

ఒకరోజు సాయంత్రం కార్లో షికారు వెళ్తున్నప్పుడు, ''ఒకసారి ఇండియా వెళ్ళి వద్దాం'' అన్నారాయన. తనలో అంతవరకు నిద్రపోతున్న హోప్

సిక్ సెన్స్ అయిన మాటలతో ఉలిక్కిపడి లేచి, తలెత్తినట్లయింది! సంబరపడి పోయింది. బంధువులను, స్నేహితులను, ముఖ్యంగా కల్యాణిని అందర్నీ చూడాలి. తనిక్కడ ఎలాటి జీవితం గడుపుతుందో వాళ్ళకంతా చెప్పాలి!

"ఎప్పుడు వెళ్దాం?" అంది సంతోషంగా.

ఒక నెలరోజుల్లో "హైదరాబాద్‌లో మీచెల్లి వాళ్ళింటికి దగ్గర ఒక చిన్న ఇల్లు చూసి అమ్మనూ, పిల్లలనూ అక్కడ పెడ్తాము. మీ చెల్లివాళ్ళు దగ్గరే ఉంటారు గనక అమ్మ కంత కష్టం ఉండదు పిల్లలను చూడడం."

"పిల్లలను అక్కడ పెట్టడం ఎందుకు?"

ఆయన ప్లానేమిటో అర్థంకాక అడిగింది.

"ఎందుకేమిటి? నువ్వూ ఉద్యోగం చేయవచ్చు. పోస్ట్ గ్రాడ్యుయేట్‌వు. ఉద్యోగావకాశాలు బోలెడన్ని ఉన్నప్పుడు గోళ్ళు గిల్లుకుంటూ కూచోవడం ఎందుకు? ఇద్దరం సంపాదించామంటే, త్వరగా ఇండియా వెళ్ళిపోవచ్చు."

త వేమనలేదు. మౌనంగా ఆలోచిస్తూ ఉండిపోయింది.

ఆయనకు ఎదురు చెప్పే లాభం లేదని తనకు తెలుసు. ఆయన తనఆలోచనలను, అభిప్రాయాలను, వడవడినీ మార్చుకోరు. ఆయన తత్త్వం బాగా అర్థం చేసుకుంది.

తన కిష్టం లేదని బాగా తెలిసినా— మద్యం తాగడం, మాంసం తినడం నేర్చుకున్నారు.

ఆయన మారరు గనక, తనే మారుతూ వచ్చింది.

అందుకేనేమో ఇన్నేళ్ళు జీవితం సాఫీగా జరిగి పోయింది!

పిల్లలను వదిలి ఉండలేనేమో అనిపించింది.

ఆ మాటే అన్నప్పుడు—"నాన్ సెన్స్! అవన్నీ సెంటిమెంట్సు!" అని తన మాట కొట్టి పారేశారు.

తల్లీ బిడ్డల మధ్య ఉన్న అనుబంధం కేవలం సెంటిమెంటేనా?

ఆలోచిస్తూ ఉండిపోయింది.

"అప్పుడప్పుడు వెళ్ళిచూసి వస్తాంగా? అమ్మ నీకన్నా బాగానే చూస్తుంది."

కాదని అనలేక పోయింది.

"నాలుగేళ్ళలో బ్రహ్మాండమైన ఇల్లు కట్టేయాలి!"

చాలా ఉత్సాహంగా అన్నారు.

"ఎక్కడ?"

"హైదరాబాద్‌లో!"

యు. ఎస్. లోనే సెటిలై పోదాం అని అన నందుకు సంతసించింది! ఆయనకు డబ్బంటే ప్రాణంతో సమానం. తనకూ డబ్బు మీద ఆశలేక పోలేదు. అందుకే ఆ ధనాకర్షణకు లొంగి పోయింది. పిల్లలకు దూరమైంది. ప్చ్!

"పిల్లలను ఇక్కడ ఉంచుకుని ఉద్యోగం చేయవచ్చుగా!" సంశయిస్తూ అంది.

"అదంత సులభం కాదు, శాంతీ! చూస్తున్నంగా ఇక్కడి వాళ్ళ అగచాట్లన్నీ! పైగా, ఇక్కడ డబ్బు కూడా చాలా ఖర్చవుతుంది. ఇండియాలో పిల్లల పోషణ చాలా చీప్. మగపిల్లలన్నా అయితే, అమ్మ మాట వినరేమో అని భయపడాలి. ఆడపిల్లల విషయంలో అలాంటి భయం అక్కర్లేదు. ఈ అమెరికన్స్ చూడు. పిల్లలను మనలా అంటిపెట్టుకుని ఉండరు. లైఫ్ ఎంజాయ్ చేయడం వీళ్ళను చూసే నేర్చుకోవాలి, మనం!"

ఏం జవాబు చెప్పలేదు.

చెప్పే లాభం లేదు గనక!

పిల్లలకూ, తలిదండ్రులకూ మధ్య అనుబంధం వీలైనంత తక్కువగా ఉండడం మంచిదని కొందరు ఎందుకంటారో తనకర్థం కాదు. అది ఏ దేశపు సిద్ధాంతమో తెలియదు. అయితే అది కేవలం స్వార్థపరులు వాడే ఆయుధం అని ఇప్పు డని పిస్తుంది!


మొదటిసారిగా పిల్లలిద్దర్నీ ఇండియాలో వదలి వస్తున్నప్పుడు కడుపులోని పేగులను కత్తితో కోసినట్లు... రక్తధారలు స్రవించినట్లు విలవిలలాడి పోయింది.

కార్చిన కన్నీటి ధార లెన్నో!

తరవాత తరవాత కాస్త అలవాటు పడింది.

అంటే, మనసు క్రమ క్రమంగా మొద్దుబారి పోయిం దన్న మాట!

రెండు సంవత్సరాల కోసారి ఇండియా వెళ్ళివచ్చే



కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్, బెంగళూరు వారి నాణ్యమైన ఉత్పాదన. మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగళూరు.

వారు. తనకు నెలకు పదివేల రూపాయలు జీతం. అంటే, పన్నెండు వందల యు. ఎస్. డాలర్లు!

ఆయనకు ఇరవై వేల రూపాయలు!

మరో ఎనిమిది సంవత్సరాలు జరిగిపోయాయి, మొదటి రెండు సంవత్సరాలు కాక.

రకరకాల వస్తువులు సమకూరాయి.

ఒక దుకాణం పెట్టుకునేందుకు సరిపడేటన్ని బట్టలు కొన్నారు!

బాంకులో అకౌంటు చూస్తుండగానే పెరిగి పోయింది. అదికాక బ్లాక్‌మనీ ఇండియాకు చేర వేశారు. దాంతో, హైదరాబాద్‌లో చక్కని రెండంత స్తుల మేడ వెలసింది.

ఇన్ని ఉన్నా, ఏదో వెలితిగా అనిపించేది తనకు. పిల్లలెలా ఉన్నారో అని పదేపదే అనుకునేది.

ఏ కారణం వల్లనైనా ఉత్తరం రావడం కాస్త ఆలస్యమైతే కలిగే ఆందోళన వర్ణనాతీతం. ఆయన కదేం పట్టదు. తన తిండి, తన తాగుడు, తన ఉద్యోగం! అంతే!

"మీ లోకం మీది! పిల్లలెలా ఉన్నారోనన్న బాధ కొద్దిగా అయినా లేదు. మీకు!" అని తర చుగా తను కోపగించుకునేది.

ఆయన నవ్వుతూ—"పిల్లలకేం! వాళ్ళ నానమ్మ దగ్గర సుఖంగా, దర్జాగా ఉన్నారు. అనవసరంగా నీలాగ నువ్వూ వర్రీ కమ్మంటావా? సుజా నెలకు రెండు జాబులు వ్రాస్తూనే ఉందిగా! పిచ్చిపిచ్చిగా ఆలోచించుకుంటూ మనసు పాడు చేసుకోకు!" అంటూ హితోపదేశం చేసేవారు.

సుజా ఉత్తరాలు రాస్తున్న మాట నిజమే.

కానీ, ముచ్చటగా మూడు ముక్కలు వ్రాసివడే స్తుంది. వివరంగా అన్ని విషయాలు రాయుమని తన్నెన్నిసార్లు రాసినా, ఆ మూడు ముక్కల కన్నా ఎక్కువ రాసేదికాదు.

'ఎందుకు రాయదు?' అని చాలాసార్లు తనలో తను మథన పడింది.

తమ పట్ల నిర్లక్ష్యమా?

దూరంగా వచ్చినందుకు కోపమా?

తలిదండ్రుల పట్ల పిల్లల పండవలసిన ప్రేమ తనపిల్లల్లో లేదా, అన్న అనుమానం తనకు తరచుగా కలిగేది.

రెండు మూడుసార్లు ఇండియా వెళ్ళి వచ్చాక తన అనుమానం నిజమేనని తేలింది.

వాళ్ళ నానమ్మ మీదా, కల్యాణిమీదా ఉన్న అభిమానం తనమీద లేదేమో? అనిపించింది.


ఆ విషయం మొదటిసారిగా తెలుసుకున్నప్పుడు ఎన్నో రాత్రిళ్ళు నిద్రకు దూరమై లోలోపలే కుమిలిపోయింది.

తన పిల్లలు తనకు పరాయి వాళ్ళయ్యారు. ఏ బంధువునో పలకరించినట్లు పలకరిస్తారు. ఆయన అటువంటి విషయాలను గురించి అసలు ఆలోచించ రేమో అనిపిస్తుంది.

విచిత్రమైన మనిషి.

"డాడీకి మేమంటే ఇష్టం లేదు. ఎందుకని?" అని ఒకసారి సుజన అడిగినప్పుడు, వెంటనే ఏం సమాధానం చెప్పాలో తనకు తోచలేదు.

"ఇష్టం ఎందుకులేదు? పైకి చూపించరు




అంతే" అంది, రాని నవ్వును బలవంతంగా తెచ్చుకుని.

మనసు మటుకు అల్లకల్లోల సాగరమే అయింది. తన బాధ కల్యాణి అర్థం చేసుకున్న ట్లుంది.

సూచనప్రాయంగా అంది—"ఇక ఇండియా వచ్చేయకూడదా, అక్కయ్యా? అత్తయ్య మున లామె అయిపోయారు. ఇక, ఆ పిల్లల బాధ్యత మోయులేరు. సంపాదించింది చాలదూ? ఇంకో రెండేళ్ళు పోతే, ఏ పెద్ద కూతురు అత్తారింటికి వెళ్ళిపోతుంది! అప్పు డెటూ దగ్గరగా ఉండలేవు."

"నే లేకుంటేనేం! మీరంతా ఉన్నారు గదా?" కోపంగా, వ్యంగ్యంగా అంది.

ఆ కోపమూ, వ్యంగ్యమూ ఎందుకో?

తన పిల్లలను తనకు కాకుండా చేశారనా?

అది ఎవరి తప్పు?

తన కోపానికి కారణం తెలియక ఆశ్చర్యపోయింది కల్యాణి.

మెల్లగా, మృదువుగా అంది: "ఎందరం ఉన్నా, తల్లి తల్లే, అక్కయ్యా! ఆ లోటును ఎవ్వరూ పూరించలేరు. అందుకే అన్నారు. అన్నింటికీ సబ్‌స్టిట్యూట్ ఉంది గానీ, తల్లికి మటుకు లేదని! పాశ్చాత్య దేశాల నుండి మనం చాలా మంచి విష యాలు నేర్చుకున్నాం కానీ, ఈ విషయం మటుకు అంత మంచిది కాదేమో? తప్పని సరి పరిస్థితిలో ఒక్కోసారి పిల్లలకు దూరం కాక తప్పదు. మీరిక తిరిగి వచ్చి మీ పిల్లల బాధ్యత తీసుకోవచ్చు."

కల్యాణి చెప్పిన విషయాలన్నీ నిజమేనని ఈ నాటికి తెలుసుకో గలిగింది.

తన పిల్లలకు చాలామంది తలిదండ్రులు ఇవ్వలేని ఎన్నో విలువైన వస్తువులు ఇచ్చానని తృప్తిపడుతూ వచ్చింది ఇన్నాళ్ళూ.

ఎంతో దర్జాగా పెరుగుతున్నారని గర్వించింది!

కానీ . . కానీ . . అన్నింటికన్నా విలువైన దానిని—మాతృప్రేమను—వాళ్ళకు లేకుండా చేసి నట్లు... చాలా ఆలస్యంగా తెలుసుకుంది.

వాళ్ళ మనసుల్లో చోటు లేకుండా చేసుకుంది.

అవును... ఎలా ఉంటుంది చోటు?

ముఖ్యంగా పదహైదు, పదహారు సంవత్సరాల వరకూ పిల్లల దగ్గర ఉండాలి తలిదండ్రులు. చిన్న మొక్కలను కాపాడినట్లు ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి. అన్నింటికీ తా మున్నామని ధైర్యం చెప్పాలి. ప్రేమించాలి. అప్పుడు తలి దండ్రులకూ, పిల్లలకూ మధ్య గాఢాను బంధం ఏర్పడుతుంది.

'లా ఈజ్ కండిషన్డ్ బై లా' అన్న విషయం కూడా నిజమేనేమో?

ఎవరు చేరదీస్తారో, వాళ్ళ దగ్గరకే పోతారు పిల్లలు. ఇది వాళ్ళ తప్పుకాదు.

అది తెలుసుకోలేని అజ్ఞానులైన పెద్దల తప్పు. ఆరునెలల క్రితం ఇండియా వెళ్ళినప్పుడే, ఎలాగో ఆయనకు నచ్చచెప్పి అమెరికాకు శాశ్వతంగా గుడ్‌బై చెప్పి ఇండియా వచ్చేయాలని తీర్మానించు కుంది.

తన అభిప్రాయాన్ని విన్న ఆయన మొదట ఆశ్చర్యపోయారు. తరవాత కోపగించుకున్నారు.

"ఇండియాలో ఏముంది? లైఫ్ ఎంజాయ్ చేయాలంటే ఇక్కడే ఉండాలి" అన్నారు.

ఎంజాయ్ చేయుడమట!

తన హృదయంలో భగ్గుమని మంటలు లేచాయి.

అయినా, ఆ కోపాన్ని, బాధనూ మింగేసింది.

"ఇన్ని సంవత్సరాలుగా ఆమె పిల్లల బాధ్యత నెత్తిన వేసుకుంది. ఇప్పుడు పూర్తిగా లేవలేని స్థితిలో ఉందని సుజా జాబు రాసింది కదా? ఇక నైనా వెళ్ళి మన బాధ్యతను మనం తీసుకోవడం మంచిది కాదా?" నచ్చ చెబుతున్న ధోరణిలో అంది.

కాసేపు మవునంగా ఉన్నారు.

"ఇద్దరం ఉద్యోగాలు మానుకుని వెళ్ళిపోతే, అక్కడ వెంటనే ఉద్యోగాలు దొరుకుతాయా? దొరికినా, రెండువేల కన్నా ఎక్కువరాదు. నువ్వు

ఇండియా వెళ్ళి వాళ్ళిద్దర్నీ ఏదైనా మంచి రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించిరా. ఒకనెల సెలవు పెట్టి వెళ్ళు.'' అన్నారు కాస్త కరుగ్గానే.

అవాక్కయింది.

ఏమి టీ మనిషి!

ఎలా అనగలుగుతున్నా రీ మాటలు.

పిల్లలంటే కొంచమైనా అభిమానం లేదేమి?

ఏమిటి కారణం? సంవత్సరాల తరబడి దూరంగా ఉండడమే ఇందుకు కారణమా!

లేక డబ్బు మీదున్న ఆశ పిల్లలపై గల మమకారాన్ని కూడా కప్పి వేసిందా?

ధనాశకూ ఒక హద్దు లేదా? ఒక అర్థం లేదా?

ఎంతో చెప్పి చూసింది. ఊహూ... మరో నాలుగేళ్ళు అమెరికా వదిలేందుకు వీలుకాదంటే కాదు అన్నారు.

''పిల్లలు... పిల్లలంటూ అంతలా అంటిపెట్టుకుని ఉండకూడదు, శాంతీ! అమ్మ కొంగు వదలని పిల్లలు జీవితంలో అసలు పైకి రాలేరు! ఈ అమెరికన్స్‌ను చూడు—పిల్లలను వదలి ఎంత నిశ్చింతంగా ఉంటారో?''

తమ పిల్లలు తన కొంగు పట్టుకుని ఉన్నట్లు ఆయన మాట్లాడడం తనకు ఆశ్చర్యాన్ని, కోపాన్నీ కలిగించింది. ఇక ఏం చెప్పే లాభం లేదని మౌనంగా ఉండిపోయింది.

కర్తవ్యమేమిటో తోచలేదు.

నెలరోజులు సెలవు పెట్టింది.

ప్రయాణ సన్నాహంలో మునిగిపోయింది.

కార్లో ఏరోడ్రోంకు వస్తున్నప్పుడు—''పిల్లలను స్కూల్లో చేర్పి త్వరగా వచ్చేయి'' అన్నారు.

ఆ కంఠంలో ఆజ్ఞ ఉంది. కరకుదనం ఉంది.

''నేను రాకుంటే మీరు ఇండియా వచ్చేస్తారా?'' నవ్వుతూ తమాషాగా అంది, ఆయన మననేమిటో తెలుసుకోవాలన్న ఉద్దేశంతో.

''అలాంటి పిచ్చి పని చేశావంటే అసలు రాను, తెలుసా?'' అన్నారు బెదిరింపుగా.

ఓరగా ఆయన ముఖంలోని భావాలను గమనించిన తను మౌనంగా ఉండిపోయింది.

రెసిడెన్షియల్ స్కూల్లో చేర్చగానే సమస్య పరిష్కారం అవుతుందా?

ప్రతిసారి సెలవులకు ఎక్కడకు వెళ్తారు?

ఎవరు వాళ్ళను ఆదరిస్తారు? తరచుగా వెళ్ళి వాళ్ళను చూసి మంచిచెడ్డలు విచారించే దెవరు?

వీటన్నింటికి జవాబు ''కల్యాణి'' అంటూ రాయుని!

కాని, కల్యాణి ఇప్పటికే ఎంతో సాయం చేసింది. ఆమె సంసారం,ఆమె బాధ్యతలు ఆమెకున్నాయి. తమ బాధ్యతను ఆమె మీద వేయడం ధర్మంకాదు. తప్పని సరి పరిస్థితుల్లో బాధ్యత అప్పజెప్పడం, తీసుకోవడం... తప్పు.

కానీ...అలాంటి పరిస్థితుల వలయంలో తాము బంధింపబడి లేరు...

ఇండియా వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది... కానీ... ఏం చేయాలో తోచకుండా ఉంది.

ఆ ఆలోచనతో తిరిగి అశాంతి శాంతి మనసులో చోటు చేసుకుంది.

రకరకాల భావ సంఘర్షణతో ఆమె మనసు ఒక యుద్ధరంగమైంది.

# కాంతం మాటవాసి

కాంతానికీ కథకుడికి ఏమిటో మాట పట్టింపులు వచ్చాయి. మనసులో రవరవలు బయలుదేరాయి. ఆమె మూతి బిగించి మేడమీదికి వెళ్ళింది. ఎలాగైనా ఒక ఘాటు మాట ప్రయోగించి లొంగదీయాలనుకొన్నాడు కథకుడు. కాలుగాలిన పిల్లిలా ఆలోచించారు. అటూ ఇటూ పచార్లు చేశారు. డాబా మీద చల్లగాలికి పచార్లు చేస్తేనైనా కాస్త ఉపశమనం, కాస్త ఆలోచన కలుగుతాయని మేడ మెట్లెక్కుతున్నాడు కథకుడు. చూడలేదు. ఇంట్లో ఏదో పని ఉంది కాబోలు కాంతం దిగివస్తున్నారు. మధ్యలో తారసపడ్డారు కాంతమూ కథకుడూ మెట్లమీద.

''అడ్డమైన వాళ్ళకు, మూర్ఖులకు నేను దారి ఇవ్వను. అది నా పట్టుదల, నా మతం'' అన్నాడు కథకుడు.

చురుకుగా చూసి చాలా హుందాగా ఏమీ కోపం కనపరచకుండా 'పోనీ నేనిస్తాలెండి' అని చరచరా పైకి వెళ్ళిపోయింది కాంతం.

కథకుడి సంగతా?!

పాపం?

- మునిమాణిక్యం నర్సింహారావుగారి పన్నుశేఖరం

# ఈ ఊరు నిండా గాడిదలే...

శ్రీమతి చిట్టెమ్మ శ్రీ ముట్నూరి కృష్ణారావు పంతులుగారి మనుమరాలు. యూరపులోని అనేక దేశాలలో తిరిగి వచ్చింది. చదువుకున్నది. తాతగారిని చూసిపోదామని వచ్చింది.ఆవిడ దర్బారులో ఒకసారి అన్నది: ''ఏమండీ, తాతగారూ! ఈ వూరి నిండా గాడిదలేనే!'' బందరులో గాడిదలు ఎక్కువగా ఉన్న మాట నిజమే. చిట్టెమ్మ తాతగారితో ఎకసక్కెము లాడింది. ఆ మాట విని పంతులుగారు ''అవునమ్మా, నీ వన్న మాట నిజమే. ఈ వూరు నిండా గాడిదలే. ఇవి చాలనట్టు అప్పుడప్పుడు ఈ గాడిదలను చూడడానికి పొరుగూరి గాడిదలుకూడా వస్తూంటవి'' అన్నారు.

# మనిషివా?

ఒకావిడ చిన్న బ్రష్ ఒకటి తీసుకుని తన నగలేవో కడుగుకుంటున్నది. ఆవిడగారి మరదలు వెనక నుండి వచ్చి ఆమె చేతిలోని బ్రష్ లాక్కుని దాని వెంట్రుకలను నలిపి వింతగా చూస్తూ అన్నది. ''వదినా! పందివా? మనిషి వనుకున్నా'' వెంటనే వదినగారు ''అవునమ్మా. మనిషిని కాను, పందినే'' అన్నది.

ఆలోచిస్తూ ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకుంది.

• • • •

బొంబాయి విమానాశ్రయంలో విమానం లాండ్ అయింది. విమానం దిగుతున్న శాంతి హృదయం అనిర్వచనీయానందంలో ఓలలాడింది.

కస్టమ్స్‌లో లాంఛనాలు అన్నీ ముగించుకుని, లౌంజులోకి వచ్చేసరికి ఎదురుగా వస్తూ కల్యాణి! కల్యాణికి చెరో ప్రక్క సుజా, సుమా!

తన కళ్ళు తనను మోసం చేయడం లేదు కదా అనుకుంది శాంతి.

కళ్ళు విప్పార్చి చూసింది.

ఈ ఆరునెలల్లో సుజా ఎంతో పెరిగింది!

ఎన్ని అందాలను సంతరించుకుంది

మాతృహృదయం మురిసిపోయింది.

''సుజా...సుమా!'' అంటూ వాళ్ళిద్దరిని దగ్గరకు తీసుకుంది. అప్పటికి గానీ ఆమె భార హృదయం తేలిక పడలేదు. ఆనందంతో ఆమె కళ్ళు చెమర్చాయి.

''ప్రయాణం కులాసాగా సాగిందా, అక్కయ్యా?''

కల్యాణి ప్రశ్నతో శాంతి ఈ లోకంలోకి వచ్చింది. ప్రేమగా కూతుళ్ళ తలలూ, చెంపలూ నిమురుతూ ''ఆఁ''అంది—కల్యాణి ప్రశ్నకు సమాధానంగా

కల్యాణి మెల్లగా నవ్వుకుంది.

''మళ్ళీ వెళ్ళిపోతావా, మమ్మీ?'' సుమ సందేహంగా అంది.

ఆ ప్రశ్నతో శాంతి ముఖం కొద్ది క్షణాల పాటు వివర్ణమై తిరిగి మామూలు రంగును పొందింది. మనసులో చేసుకున్న నిర్ణయం కన్నుల్లో, ముఖంలో ప్రతిఫలించింది.

చూపులు తిప్పి సుమ కళ్ళల్లోకి ప్రేమగా చూస్తూ—''లేదు, తల్లీ! ఇక ఎప్పటికీ మీ దగ్గరే ఉండిపోతాను'' అంది చలితగద్గద కంఠంతో.

''మరి, డాడీ?'' సుజా ప్రశ్న.

''మనందర్నీ చూడాలనీ, మనతో కలిసి ఉండాలనీ మీ డాడీ అనుకున్నప్పుడు తప్పక వస్తారు పదండి వెళ్దాం'' అంది కల్యాణి వేపు తిరిగి.

''ఇప్పటికైనా నువ్వొక నిర్ణయం తీసుకుని వచ్చినందుకు సంతోషం. బావ వైఖరి చూస్తే అమెరికా వదలిరారేమో అనుకున్నాను'' అంది కల్యాణి.

శాంతి మెల్లగా నవ్వింది, జవాబుగా.

ఆమె మనసు మటుకు—'ఇన్ని సంవత్సరాల తరవాత నా తప్పును సవరించుకునే సంకల్పాన్నీ, శక్తినీ ఇచ్చినందుకు నీకు నా జోహార్లు, భగవాన్! పరాయి దేశంలో ఆయన ఒంటరిగా ఉంటే ఏమైపోతారో ఏ ఆపద కలుగుతుందో అన్న భయమూ భర్తకు దగ్గరగా ఉండాలన్న కోరికా, డబ్బు మీదా వ్యామోహం — ఇవన్నీ నా పిల్లలకు నన్ను దూరం చేశాయి. ఈ నాటికి నా పిల్లలు మాతృ ప్రేమ అనే చల్లనినీడలో విశ్రమించే . అదృష్టాన్ని పొందగలిగారు! ఈ అదృష్టాన్నిక వాళ్ళనుండి ఎవ్వరూ దూరం చేయలేరు!' అని అనుకో సాగింది.

సుజా , సుమల భుజాల మీద చెరో చెయ్యివేసి ఆనందానికి ప్రతీకలా, మెల్లగా లౌంజ దాటి నడచి వస్తున్న శాంతి కనుల్లోని వెలుగు—మొత్తం ఆమె అమెరికాలోని ఐశ్వర్యాన్ని పొందినప్పటి వెలుగుకన్నా వెయ్యి రెట్లు అధికంగా తళతళ లాడింది! ★